103575

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } విభవ సంవత్సర వైశాఖ శు॥ ౧౩ బుధవారము (౨ మే ౧౯౨౮) { సంచిక ౯౭

ఆర్యసమాజపు ౩౪ వ వార్షికోత్సవము

ద్వితీయ దినచర్య

(మా ప్రత్యేక ప్రతినిధి)

స్వామి రామానందుగారి గంభీరోపన్యాసము

పరిణామముతో పనిలేదు. పరివర్తనమే అత్యంతావసరము

ప్రపంచములోని రాష్ట్రము లన్నియు పరివర్తనము వలననే స్వతంత్రములైనవి.

ఆర్యసమాజము ఇస్లాము మతమునకేగాని, క్రైస్తవ మతమునకేగాని శత్రువుగాదు.
అది జనులకు సన్మార్గమును మాత్రమే చూపుచున్నది.

ఆర్యసమాజము హిందూమతము యొక్క నిజమైన హితచింత చేయునది.

„వేదములను చేతగొని ప్రపంచమును జయింప ముందుకు నడువుడు!"

హైద్రాబాదు:—౨౯ ఏప్రిలు ౧౯౨౮ వ తేదినాడు ఆర్యసమాజపు వార్షికోత్సవ రెండవ దినమున కార్యవాటికలో శ్రీరామానందుగారు గంభీరముగ నుపన్యసించిరి. సుమారు పదివేలమందికి పైగ జనులు వచ్చియుండిరి. భజన ప్రార్థనలైన పిమ్మట స్వామివారిట్లుపన్యసించిరి.

ప్రియసోదరీ మణులారా! సోదరులారా!! మీరు ప్రకృతిలోని వింతమార్పులను గాంచుచున్నారు. ఎండకాలములో విశేషముగ వేడిమియుండును. జనులందరు ఎండతీక్ష్ణతకు తాళలేక విలవిల పడుచుందురు. ఎండ తెక్కువై ప్రాణులన్నియు వ్యాకులపడునపుడు వడగాడ్పులు, తుఫానులు లేచును. తరువాత మేఘములావరించి చీకటిపడజేయును. భూమి యెల్ల మురియ నారంభించును. వేడిమి తొలగిచును. సామాన్యపుబట్టలు శీతమువాప జాలవందున, జనులు ఉన్నిబట్టలు ధరింతురు. ఎండకాలమున మీరెన్నడైన ఓవరుకోట్లు, పచ్చడములు కప్పుకొందురా! వానిని తలపగూడ వలయును. కాని పరిస్థితులు మారి, ఎండలు కాయుచుండగాని శీతాకాలము వచ్చినంతనే మీరు తమంతటనే వానిని వాడుచుందురు. ఎండకాలమున వేడిగాలి సమాగమముచే వృక్షములు శోషింపబడును. వానకాలము వచ్చినంతనే వనములోనికి గొప్ప సిరివచ్చును. అవి శోభిల్లుచున్నవి. శీతకాలమున వృక్షములన్నియు క్రొత్త శృంగారముతో వెలయుచుండును. అదేవిధమున కాలప్రవాహమున బడి కొట్టుకొనిపోవు ప్రపంచమునందుగూడ జరుగును. మానవ సమాజమునందు కాలమననుసరించి గొప్పమార్పులు కలుగుచుండును. అదియే రివల్యూషను. ప్రతివస్తువు రివల్యూషను తెలుసుకుందురు. ఎవల్యూషను పనికిరాదు. రివల్యూషనే కావలయును. క్రాంతియే కావలెను. అమెరికాలోని క్రాంతివిజయమును, జనరల్ వాషింగ్టను రివల్యూషనే చేసెను. ఇటలీలో ముసోలిని, మహమ్మదీయులకు దుర్గంబు, రష్యాలో కూడ జనులు, రివల్యూషనునే చేసిరి. కొన్నిపనులు రివల్యూషనువల్ల మాత్రమే జరుగును. ఎవల్యూషనుతో పనులు జరుగవు.

ప్రపంచములోని ప్రతివస్తువు మనుజుడు, మొక్క మొదలగునవి తగనిపరిస్థితులలోనే పుట్టును. స్త్రీ పురుష సంయోగ సమయమున బీజము కొంతకాలము స్త్రీ గర్భములో అగినస్థలమునందుండును. రైతువాండ్రు భూమినిమున్ను స్వచ్ఛముచేసి, నాగటితో బీజమునకు స్థలమును గావించి విత్తనము వేయుదురు. బీజమును వేయుటకుముందు క్షేత్రమెట్టి పరిస్థితిలో నుండెను. విత్తుటకు తగనిపరిస్థితులలో!

ఆర్యసమాజమునందు క్రొత్త విచారముల కెవిధమగు స్థలముండదు. వానికి మానసిక పరిస్థితితో సంగ్రామము జరుగవలసియుండును. మహర్షి దయానందుడు కాఠియావాడులో జన్మమొందినప్పుడు, భారతవర్ష తొమ్మిదినూర్ల సంవత్సరముల నుండి పరాధీనతా శృంఖలలో బంధింపబడియుండెను. రాజనైతిక పరాధీనతయేగాక, ధార్మిక పరాధీనత, సామాజిక పరాధీనత గూడ యుండెను. స్వామి దయానందుని బోధనలు జాతీయజీవనమున క్రొత్త ధారవలె పనిజేయుచుండెను. అప్పుడతని బోధలు అను జనులు పచ్చినీరులో దారములని తలచుచుండిరి. ముట్టినంతనే తెగిపోవునని నమ్మియుండిరి. నేనా కాలపు ముచ్చటలను చెప్పుచున్నాను. భారత దేశమునందు బౌద్ధమతము క్షీణదశకు వచ్చియుండెను. ఇతర జాతులు దానిపై రాజకీయ విజయమును గూడ నంది

యుండిరి. సిథియన్లు వైదికధర్మ సముద్రమున మునిగి యిప్పుడు పేరైనకూడ లేకుండ నున్నారు. అప్పటి మతప్రగతిని గనుగొనుడు. ఒకడు వేటలోనని కోంగలిపిల్ల త్రాగినచో, యజ్ఞము చేసినచో పతితుడు ధర్మమునుండి చ్యుతుడగుచుండెను. ఒకగాలము నొక ప్రభోజన సమయమున గోమాంసమును వండి యుండిరి. వానినాసన పండితులనుచూచి, వారితరులను పతితులని చెప్పిరి. ధార్మిక పతన మింతవఱకు వచ్చినది. మానసిక సోదరు లస్పృశ్యులుగ గణింపబడుచుండిరి ఎవరి కృషివలన, ఇతర జాతులకు పట్టెడన్నమైనను లభించుచుండెనో వారే యస్పృశ్యులైరి. నైతిక మృతి విషయమున నెక్కువ చెప్పను, ఇతరుల వలన జనులు భీరుపడుచుండెడివారు. వాస్కారాశ్రమమునందు మా నాయనగారిట్లు చెప్పుచుండెడివారు. ఒకసారి మిషనరీలు, ఆంగ్లేయులు, కొందరు సాములు మాయూరికి వచ్చియుండిరట. తెల్ల మొగములను చూచినంతనే యూరిలోనివారు రూపింపబడి పాఱిపోయిరట! ఈసంగతి నిప్పటికిని జ్ఞాపకముంచుకొని గంజాములోని పల్లెలను, గ్రామములను గాంచుడు వారిప్పటికిని మనలను జూచినంతనే పాఱిపోవుదురు. నేనొకసారి అస్సాము పోయితిని. అప్పుడు నేను మాటువేసికొని యుంటిని. మాకు కూలీలు కావలసి యుండిరి. కానివారు మహాత్మ్యముచే మాదగ్గరకుకూడ రారైరి. చెప్పవచ్చును భారతదేశము నైతికముగనే గాక సామాజికముగ కూడ నష్టకష్టములయందును, రాజనైతికముగను, ధార్మికముగను పతనమై యున్నది.

సంస్కృత భాషయొక్క ఋజుత్వము మనము విడిచియున్నాము. దానిని మృతభాషయని నిందించుచున్నాము. కాని దానిని జనులు వలన ఎన్నియో లాభములు గలవు. అందువలన మనమందరమును దానిని జదువవలెను.

మొగలు సామ్రాజ్య మస్తమించిన తరువాత నొక క్రొత్త సత్యము వినకొంటిని. కాశీయాత్రవారు నుండి ప్రకటింపబడిన యుండెను. ఆతేజమునకు మునుపు భారతదేశ మనుసంగతి యుండెను. ఇప్పటికి కూడ నట్లే యున్నది. భారతవర్షము యొక్క అత్మపోయినది. మనము మనలను మఱచియున్నాము. కాలగతి వారలలో మూలకారక బ్రహ్మచారిపుత్రి మాతలిద్వంద్వములు నడిచినప్పుడే బాగుగ లేదని దలిచెను.

ఆ దయానందుడు శివరాత్రి నాటిరాత్రి ఈశ్వరుని కనుగొనుటకై తెలిసికొనుటకై మునుకొని వడినెను. దానికొఱకు విద్యనేర్వవలసి యుండెను. అత డెన్నియో స్థలములయందు విద్యార్జన మొనర్చెను. తరువాత నతడు మథురలో మునివృజానందుడున్నాడనవిని, యతని యొద్దకుబోయి, యతని పాదముల కడ దానుజదివిన దంపుడు గ్రంథములు, క్రొత్త సంగతులను తెలుపుమని కోరెను. ...నీవు చదివినది బాగుగనున్నది కాని యసలుసత్యము వేఱని మునిచెప్పెను. దయానందుడు మూడు సంవత్సరము లతనిసేవ నొనర్చెను. అప్పుడా మునియతనిని దగినవాడుగా గ్రహించి యొక మహాభాష్యమును విడువక అతని కొసగెను. ప్రపంచమున నెందఱో గురుశిష్యులైనారు. యూరోపు లోని ఫిలాసఫరులను వినుచున్నాము. కాని వారు స్వ వందముని బోలు గురువును, దయానందుని బోలు శిష్యుడును గనబడలేదు. స్వ జానందుడొక సంగతిని శిష్యునడిగెను. అతడంగుల కొప్పుకొనెను. ఆ గురుదక్షిణ నింతవఱకు కడుకలేదు. ఏ శిష్యుడునట్లొసగలేదు. గురువడిగినదేమి? అందఱు మూర్తిపూజకులైనారు. వారి నాపనినుండి తొలగించి వైదికధర్మ ప్రచార మొనర్పుము?? దయానందుడు నట్లే చేసెను. ఆతని సందేశమును వినుటకు జనులు సిద్ధముగ లేరుండిరి. జనులతనిపై పుష్పవర్షమును గురిపింపలేరు. అతనిపై ఇటుకలు, రాళ్లు పడవేసిరి. ఏ వైదిక ధర్మప్రచారమున కతడు పూనుకొనెనో, అదియు వారే యతనిని జాతిగ నడిరి.

అతడు బ్రహ్మచర్యము గలవాడు. బ్రహ్మచారిత్వము పూర్తిగ నుండుదానని వేదములు చెప్పుచున్నవి. కర్ణవాసలో గంగానది యొడ్డున స్వాములవారు విచార నిమగ్నులైయున్న సమయమున, నచ్చటి జమీందారగు రావుకర్ణసింగనువాడు కత్తి దూసికొని యెదురుగ వచ్చెను. స్వామి యాతని చేతిని పట్టుకొనెను. స్వామి యొక్క శక్తి వలన నతడు కత్తిని విడచి పారిపోయెను.

ఒకసారి జనులొక వేశ్యను, అతనిని ఉపద్రవముచే పాడుచేయుటకు స్వామి వారి కడకు పంపిరి. స్వామి యప్పుడు ధ్యానమగ్నుడై యుండెను. కొంతసేపటికి కనులు తెరచి, "అమ్మా! ఏమేల వచ్చితివి" అని అడిగెను. అంతటామె "పుత్రా! ఏమాటలు వినుటకు వచ్చితి"నని చెప్పెను. [పార్శ్వగ్రంథము]

ఒకసారి స్వామితో నొక పాతికమంది నమస్కరించిరి. జనులు కారణమడుగ "వీరు వృద్ధి కాంచెదరు కాని వారు వృద్ధికాదు ప్రపంచమునకు అల్లో"యని స్వామి బదులు చెప్పెను.

ఏజను లతనిని అద్భుతపురుషుడని తాకి చెప్పిరి. కారేయతని యెడ యోగ్యమగు బహుమానించి యుండిరి. మాక్సుమూలరు విన్న చెప్పినదేమున్నాము!

ఆర్యసమాజము ఇప్పుడు, క్రైస్తవులకు శత్రువని దలచుచున్నారు. బ్రిటిషు గవర్నమెంటు కూడా దానిని తన శత్రువని తలచుచున్నది. "It is a quosi politcal body" అని అనుచున్నది.

కేవలము తలచునదేమన నార్యసమాజము, పెద్దల నాక్షేపించుటయే సవకర్తవ్యమని, యొకటిన గనాయము పునరుద్ధరించుచు యున్నది. మిషనరీ వార్తలు దయానందుడు మహమ్మదీయులను ద్వేషించుచున్నారని గవర్నమెంటు తో చెప్పుకొనుచున్న సమయమున నతడు తన పని చేసికొనుచున్నాడు. పెద్దపంగతులను బహిరంగ పరచినది దానిని సంస్కరింపలేము. ఒక డాక్టరు ప్రాచీనవైద్యము విలువనున్న అంతరించు భాగముననుండి తొలగించును, ఇప్పటికిని హిందూజాతి లోని సనాతన ధర్మములవలె మూఢాచార్య సమాజము పెట్టుచున్నారు, కాని యార్యసమాజము హిందూమతమునకు నిజముగు హితచింతన చేయునది. దయానందుడు దేశపరిస్థితులలో నేమి చెప్పి, వైదిక ధర్మప్రచారము చెందిన్చి, భారత వర్షముయొక్క ఉన్నతి కొరకే ప్రాణముల నర్పించెను. దయానందుని వంటి యోగ్యులైన వారి పాశ్చాత్య పండితుల అనుభవము. అతని విషయమున మాక్సుమ్యుల్లరు "Perhaps the greatest Sanskrit Scholar that ever lived" అని యభిప్రాయ పడియున్నాడు, దయానందుని సందేశము విను డు. రెండుమాటలలో చెప్పెదను.

"Back to the Vedas" ఈ ధ్వని యున్నది యుపన్యాసము వేదికలపై వినవచ్చుచుండెడిది, కాని యిది సరియైనది కాదు. సరియైన సందేశమిది:—

"వేదములను చేతగొని ప్రపంచమును జయింప ముందుకు నడువుడు"

అతడు తన ప్రాణములను విడచుచు నిట్లు చెప్పెను:—

"ఈశ్వరా! నీ యిచ్ఛ పూర్తియగుగాక!"

తరువాత స్వామి సర్వజాతులందును గౌరవింపబడెను. "శాంతి" యను విశ్రమమున నుపన్యసించిరి. అటపిమ్మట భజన, శాంతి పాఠములు జరిగిన తరువాత సభ జయప్రదముగ ముగిసెను.

మూడవ దినచర్య

పండిత లక్ష్మీశంకర శర్మగారు ఈశ్వర ప్రార్థన చేసిన తర్వాత రాయబరేశ్వరరావు గారిట్లుపన్యసించిరి:—

ఇంక పదిరోజులు నిముషములే మిగిలినవి. దానిని గడుపుటకు నేను వించి యున్నాను. మీరు చప్పుడు చేయకుండ కూర్చుండి వినవలెనని ప్రార్థన. ఆర్య సమాజపు సందేశము చాల నున్నదని నేను చెప్పుచుంటిని. ఆర్యసమాజముయొక్క ధ్యేయము ప్రాణుల హితము. హైద్రాబాదు ఆర్యసమాజము మత విషయమై లేక ప్రాణముల సేవలేక యున్నది. భారతవర్షమునే గాక, ప్రపంచము సర్వత మతముల తగవులనుండి విడిపించి, నిజముగు ఐక్యము సాధించుట ఆర్యసమాజము చేసినపని. భూతప్రేతములు పిచ్చినమ్మకములు ప్రపంచమునందంతటను వ్యాపించి యున్నవి. సైన్సు పరిశోధనలు తమ్ము తెలుసుకొనుచు ప్రపంచమున ప్రసరింపజేసిరి. ఈ సమస్యలను వివరించు ప్రయత్నించుచున్నవి. లార్డ్... గారు ప్రపంచశాస్త్ర కోవిదు తన యనుభవములను పుస్తకరూపమున వ్రాసి, ప్రపంచ మిప్పుడే యభివృద్ధికి వచ్చుచున్నదనియు, అంతకు ముందు మూర్ఖతలో నుండెననియు వ్రాసెను. కొన్ని గొప్ప విద్యాలయములు సంస్కారములుగ చేయుచున్నవి. కొన్ని గొప్ప కోశములు పవిత్రముగు లిఖితకాపీలు కట్టుచున్నవి. శ్రీ ప్రయత్నములు కొన్ని గొప్ప సామ్రాజ్యములు ఉండుటను జూచి ప్రపంచము మొదలున కొంపలలో నుండెననియు, ఇప్పుడు అభివృద్ధికి వచ్చుచున్నదనియు తెలియగలదు. నిన్న స్వాముల వారు చెప్పినట్లు మీరు వృక్షమున పెద్దదికి పోవునటు ఆర్య సంస్కృతిలో కనబడును. దయానందుడు వారికి చెప్పిన దేమన, మనవద్ద కూడ తక్కువ పలములతో మూర్ఖత యున్నది. ఆగుటచే మీరు అభివృద్ధికి చెందు, వేదాంత శాస్త్రములను, దేశములను, లోకముల సందేశము వినుడు. సాధనము అగ్నిపూజను గాక గాలిని శుద్ధిపరచుటకు, వేద మంత్రముల చదువుటయు గాక అవి విశేషములగు మంత్రములు, వాని జనుల నెల్ల ప్రపంచమునకు బాధము గలుగదు. ఒక్కమాట చెప్పి యూరకుందును. మతములలో స్వామి చేసిన పనివారు, హిందువు అను జాగ్రత్త పడవలె, వేదములు సత్యమునకు నేల గాక అన్ని మతముల నుద్ధరించిరి. మతము యొక్క సంబంధము సమాజమున నున్నట్లే తక్కిన విషయములందు కూడ నున్నదని స్వామితో చెప్పవలెను. అదిగాక మహాను గిర్జాకు పోవుదురు, తన పరిశోధన శాలను (Laboratory) కొరకు తన ప్రశ్నలకు పోవుచుండెదరు. అతని నా విధమునుగ మాకు అదినాదము నాడు పరిశోధనశాల (Laboratory) తో పనిలేని ఆదిమత దినమని చెప్పెను. స్వాములవారు వేదముల రహస్యములను మాకు నివేదించిరి. వేదములకు దేశ్యపరి ప్రాపించియుద్యోగ నాకు మాకు ప్రోత్సహించిరి. నాయమీకు అభివృద్ధి మార్గమున చేయుటకై తోడగిరి. ఆర్య సమాజము లేకను ఈ విధముగను సరిగ వెరవేర్చరు.

రాజా రామమోహన రాయి, గొప్ప సంఘ సంస్కర్త, బ్రహ్మ సమాజము ఏ యాచారము కూడ ప్రపంచమున నుపయోగపడునని ప్రతిపాదించెను. ఆయన వలన నది విజయము గొందలేదు. సంఘములు తెలిసి ప్రపంచము జరుగును. విషయము లేమిటో మీరు తెలిసికొనవలయును. ఆచారములే నియమములు. వాని ప్రకారము నడువవలయును. అట్లు నడుచుచో మీరు ప్రపంచమునకే గాక భారత వర్షమునకు గూడ స్వామిగారి సందేశము తోసంగగలరు.

స్వామిసర్వదానందగారి యుపన్యాస సంగ్రహము

రాయ ముక్తేశ్వరరావ్‌గారి తోటవద్ద శ్రీ స్వామి సర్వదానందగారుపన్యసించిరి. వారిట్లనిః—

మనుష్యుని జీవనములో నాల్గవస్థలు వేదములు నిర్ణయించినవి. బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థ సన్యాసములు. బ్రహ్మచర్యమును సరిగ కాపాడినచో గృహస్థాశ్రమము సుఖకరము. బ్రహ్మచర్యము చెడిపోయిన గృహస్థాశ్రమము దుఃఖకరము. సుఖము నందజాలరు. గృహస్థాశ్రమమునకు పునాది బ్రహ్మచర్యము. సన్యాసాశ్రమమునకు మూలము వానప్రస్థము. అది సరిగ లేకున్న సన్యాసము రాదు. ఈ నాల్గు అవస్థలవలన ధర్మ, అర్థ, కామ, మోక్షములను నాల్గింటిని సంపాదింపవచ్చును. బ్రహ్మచర్యమున నడచువాడు ధర్మమును నేర్చును. ధర్మమనగా ప్రపంచమున మనుష్యుడు సుఖము సమృద్ధిం బొంది పరమేశ్వరుని జేరగొనుట! మొదటియవస్థలో విద్యార్జనమునే గాక నాల్గు సంగతులను గ్రహింపను. బాలుని బహుగుణుని జేయవచ్చును. అతనినే పిరికివానినిగా జేయవచ్చును. ౧. విద్యార్జనము ముఖ్యము, వట్టి విద్యవలన లాభము లేదు. దానికి విద్యను విద్యగా నుంచుట కొఱకు ౨. సదాచారములు (Good charactrs) కావలెను. అందువలన వారి గురువులు వారికి సద్వర్తనమును నేర్పవలెను. వేదములు చెప్పినరీతిన ఏ పంతులు విద్యార్థులను తన పిల్లలవలె గాంచునో వాడే వారికి సరిగ విద్య నేర్పింపగలడు. నేడు మాత్రము ౨౦ రూప్యంబుల ప్రొఫెసరు ౨౦౦ మంది విద్యార్థులకు చదువు నేర్పును. అందువలననే సరిగ కర్తవ్యమును నిర్వహింప లేడు. విద్యవెంబడి సద్వర్తనమును పెంపొందించుట రెండవది, ౩. మూడవది శారీరక బలము సంపాదించుట. నాల్గవది సౌఖ్య మార్గము నవలంబించుట. కాలేజినుండి వెడలు విద్యార్థి ఏ పని పరిష్కరింపక కర్తవ్య నిర్వహణమునందు దక్షుడైయుండువాడై యుండవలెను.

బాల్యదశయందు సరిగ నడువని వాడే రోగములచే బాధింపబడును. అందువలననే బ్రహ్మచర్యము ముఖ్యము. దానిని చెడగొట్టుకొని మరల దానిని అనుభవజ్ఞులై యుండవలయును. పరీక్షమునకును ఎల్ల వాటులేని నానవెంబడి, ప్రతివానికి రోగ ... వానివెంబడి నూరేండ్లయాత్ర యెట్లు చేయగలడు? రోగములు రెండు విధములు. శారీరక, మానసికములు. ఎక్కడ చూచినను వైద్యులు డాక్టర్లు లేరు. రోగముచే బాధింపబడుచున్నదని చాటుచున్నారు. మానసిక దౌర్బల్యము వలన లోకము ఎక్కడ చూచినను వ్యాధిగ్రస్తుల వృద్ధికి పాటుపడుచున్నారు. అందువలన, శారీరక, మానసిక రోగములు గలవని తెలియుచున్నది. దౌర్బల్యములో మున్గియుండిన వారివృద్ధి కెట్లు వచ్చును? రామాయణ, మహాభారతములలో వానరుల గాంచుచున్నారు, వారెంత గొప్పవారు. హనుమంతుడు సముద్రమును దాటి లంకకు పోయెను. ... ఎప్పుడో? ప్రస్తుతపు వారి ... రోగముచేత

యున్నది. మనుష్యుని చేసిన తరువాత ప్రకృతి పరిశోధన వలన అయిపోయినవి. అందువలన మానవుడు చక్కని వానిగా నుండవలయును. కాని దేవుడు మన పోటి వారలగాక, కరుణార్ద్రహృదయములు మనుష్యులను సృజించెను. ఇప్పటి కాలపువారి వలెగాదు. ప్రకృతి మానవుని సృజించి వచ్చుచున్న లోపములకెల్ల, దుష్టు కొఱకన్నము నీరు మొదలగు మందులను కూడ సృజించెను. జ్వరము మొదలగు రోగములను మీరే పుట్టించి దానికి మీరే క్వినైను పుట్టించితిరి. పశువుల కెక్కడనైన దవాఖానా యున్నచో చావు వచ్చినంతనే చచ్చునుకాని వానికి రోగబాధ యున్నచో జంతువుంటు జూచును. దవాఖానా పైలాపాతులున్నవి. ఎందుకన్న, జంతువులు మనుష్య సంగతి వలన రోగముల కలవాటు పడినవి. రోగములు రాకుండ నుండుటకు బ్రహ్మచర్యము ముఖ్యము. విద్యయను దీపము ఎట్టి యజ్ఞానతిమిరమును పారద్రోల వచ్చును. అందు వలన బ్రహ్మచర్యమును కాపాడు కొనుడు. విద్యార్థి జీవనమునకు మూలాధారము బ్రహ్మచర్యమును గాపాడు కొనుడు. దీని వలననే ధర్మము ప్రాప్తించును. మోక్షమును సుఖము ధర్మము వలన సంప్రాప్తించును. ఇప్పటివారు సన్యాస మెందుకని యనుచున్నారు. మూడాశ్రమములు మాత్రమే ధర్మార్థకామమోక్షముల బొందుటకు చాలునని యన్నారు. కానియట్లు కాదు. ప్రపంచవ్యామోహమును విడువనిది సంతోషముతో చావజాలరు.

ప్రపంచమును విడుచుటయే సన్యాసము, అందువలన నది ముఖ్యము. ప్రపంచవ్యామోహమున మునిగియున్నవాడు బాధింపబడును. సన్యాసి మనస్సు చిన్నమానవునుండి పెద్దదాని లోనికి పోవును. పరమేశ్వరుని ధ్యానించుట యందు నిమగ్నుడు కావలెను. కాలములు మూడున్నను, వేదమంత్రములలో భూత భవిష్యత్కాలములు మాత్రమే చెప్పబడి యున్నవి. అనగా దేవుడు భూత, భవిష్యద్ కాలములకు లోనైనవాడు, అతనికి వర్తమాన కాలమే లేదు.

ఎందుకన ఒక నిమిషము లేక సెకండు క్రిందటి కాలము భూతము, దాని తరువాతిది భవిష్యత్కాలము. భూతకాలమంతయు వర్తమాన కాలముగ నయిపోవును. భవిష్యత్కాలము వర్తమానముగ మారుచునే యున్నది. అందువలన వర్తమాన కాలము ముఖ్యము. తక్కినవి వ్యర్థము. వర్తమాన కాలము తప్ప తక్కిన దంతయు వట్టిదే.

వర్తమాన కాలము మనను విడువజాలదు. దేవుడు కూడ వర్తమాన కాలము వలెనే మనవెంబడి యున్నాడు. ప్రతి వస్తువు పరమేశ్వరుని చేయబడినది. 'దర్ద్' (ప్రేమ) గలవాడు ఇతరులకు దుఃఖము కలుగునని, దొంగతనము, వ్యభిచారము, మొదలగు పాపములను చేయడు. దర్దే మనుష్యునిలో నుండవలెను. ప్రత్యక్షముగా వారి తెల్లని వస్త్రము తెరగలిగినంతనే నల్లని వస్త్రము ధరించి తెల్లబడ చేసినచో చూచును. మీకేదైన పగల నల్లని వెంట్రుకలు కొంతకాలము తరువాత తెల్లబడును. ఇదియే ప్రకృతి యొక్క శక్తి!

ప్రపంచమొక ధర్మశాలవలె నున్నది. ధర్మశాలను నీవు విడచి పోవుటకు ముందు దానిని శుభ్రము చేసిపొమ్ము. లేకున్న నీవుగూడ నుండజాల చెత్తతో గూడిన ధర్మశాల దొరుకును. అందువలన నీవు ప్రపంచమును విడచిపోవుటకు ముందు దానిని శుభ్రముగ పవిత్రముగ నుంచుము. అనగా మంచిపనులు చేయుము. ప్రపంచమును నీ పనులవలన చెఱపకుము, ఈశ్వరుడు విశాలముగ ప్రపంచమును సృష్టించెను, దానిని నీవు నీ చెడ్డల వలన సంకుచిత (Narrow) మొనర్చకుము: అందువలన నీవు మంచి పనులే చేయుము. దేవుడు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి. మనుష్యుడు, దేవుని, మఱువకుము. నీవు ఇతరులకు చేసిన మేలును, ఇతరులు నీకు చేసిన చెడుగులను మఱచిపొమ్ము.” ఇదియే పరమేశ్వరుని దగ్గఱకు పోవు త్రోవ. అన్నిశాస్త్రములు దీనినే చెప్పుచున్నవి.

(౯ వ పేజీ చూడుడు)

వివిధ విషయములు

బాల్యవివాహములు వలన

క్షయరోగములకు కారణము.

కలకత్తా ఆరోగ్యశాఖాధికారి రిపోర్టు

కలకత్తా కార్పొరేషను ఆరోగ్యశాఖాధికారి రిపోర్టునందు యిట్లు తెలిపెను. క్షయరోగము వలన చనిపోవు ౧౫—౨౦ వీండ్ల మధ్యనుండు యువకులలో ప్రతియొక బాలునకు ఆరుగురుబాలికల చొప్పున మరణించియున్నారు. ఇంత అధిక సంఖ్య స్త్రీలలో నుండుటకు క్రిక్కిరిసియుండు యిండ్ల బస్తీలలో పర్దా వినుక ఘోషాపద్ధతిని అవలంబించుటయు బాల్యవివాహములును కారణమనివారు తెల్పుచున్నారు. ఎప్పుడు చూచినను నగరిలో ౧౦,౦౦౦ అను తక్కువ లేకుండ క్షయరోగులున్నారని రిపోర్టునందు గలదు.

సైమను కమిషను విధానము

సైమను కమిషను విధానమును ఎటులైన పరిగణించుటకు వీలుగలేదని కొందరు కార్మిక సభ్యులు ఎదిరించుటకు వారు కొందరు ప్రయత్నించుచున్నారు. సోమవారమునాడీవిషయమును మరల కామన్సు సభలో ఎత్తుకొనెదరు. దీనిననుసరించి ఏమియు ప్రతిఫలము లేకున్నను ఈ విషయమై నైటుహోలు ప్రభుత్వమై ఖరి తెలిపియునట. తర్కిలంగారు తెలిపిన ప్రశ్న కిపుడు వింటర్టను ప్రభువు ప్రత్యుత్తర మీయవలసియుండును. రాయలు కమిషను విచారణ భారత ప్రతినిధుల సహకారమును గడించుటకు, రాయలు కమిషనున్న యధికారమును నూర్పు ఇండియా మంత్రి ఇండియాలో ప్రకటించుటకు సంసిద్ధులై యున్నారాయని తర్కిలంగారడుగుచున్నారు.

ఇందూరు మహారాజుగారి భూరివిరాళము

భారతదేశ మంతటను మత ప్రచారము గావించు హిందూమతబోధకులకు శిక్షణ నొసగుటకై ఉచితవిద్యాలయ మొకటి నెలకొల్పుటకుగాను మహారాజా సర్ తుకోజీరావుగారు ఒక అక్షిరూప్యముల ప్రారంభవిరాళమును ౬౦౦౦ రూప్యముల సాంవత్సరిక విరాళము నొసగెద మని వాగ్దానమిచ్చియున్నారు. ఈ విరాళములో నెక్కువభాగము అస్పృశ్యతానివారణ కార్యమునకు వినియోగింపబడిన బాగుండునని ద్రావిడ మహాజన సభాధ్యక్షులగు శ్రీయుత పి. వి. ఎస్. సదాశివముగారు సలహానిచ్చుచున్నారు.

రాజకోట సంస్థానపు టుత్తరువు

"సంస్థానములో తయారయిన వస్త్రములే వాడవలెను"

రాజకోట సంస్థానము ఈ నెల గజటునందు సంస్థాన ఉద్యోగులందరు కచేరీలకు వాడవలసిన వస్త్రములన్ని రాజకోట సంస్థానమునందు తయారైన వస్త్రములనే ఉపయోగింపవలెనని హుకుం ప్రకటించెను. రాజకోటయందు తయారుకానట్టి వస్త్రములమాత్రమే విదేశములనుండి వచ్చినవి కొనవలెననియు యీయుత్తరవు నందు గలదు.

హాస్యలత

తల్లి:—కొడుకా! సికిన్న సారులో చెప్పితిని కొంటెపిల్లకాయల సహవాసము విడువుము.

కొడుకు:—అందుకనే నేను పాఠశాలకు పోవుట మానివేసితిని.

భార్య:—నేను మీ కోళ్ళ మస్తులను ధరించుటచే సంతోష్యంగారము గాచున్నానో చూచుచున్నారా?

భర్త:—అవును అందుకనే పిప్పరంచినుస్తులను కట్టవద్దని నేను అంటిని.

వైద్యుడు:—రోగితో అయ్యా నీశరీరస్థితి ఇపుడు కొంచము నిమ్మళముగా నున్నదా!

రోగి:—అవును మీ మందు పుచ్చుకొనటం మానినప్పటినుండి నిమ్మళముగా నున్నది.

గుమాస్తా:—వకీలుతో యొక్కవకీలము కోరుచు అయ్యా! నేను నాభార్య మిక్కిలి కష్టముతో జీవనము చేసుకొనుచున్నారము, దయచేసి నిమ్మళముగా జీవనము చేయుచున ట్లనుగ్రహించవలెను.

వకీలు:—అయితే నీవేమి కోరుచున్నావు, నీ యొక్క భార్యను నిన్ను విడువునట్లు చేయుమందువా?

భర్త:—సవిపైకిపోవుచు ఏదైన అవశ్యమైన సవియుండిన నేను రాత్రికి తొందరగా రాకపోయిన, ముందుగా మనిషిని పంపగలను నాకై నిరీక్షించ నవసరములేదు.

భార్య:—ఎక్కడనాకు చెప్పనవసరము లేదు. రాత్రికి మీయొక్క మనిషితో పంపుదిట్టి అదినాకు పొమ్మనవే కోరికనది.

న్యాయాధిపతి:—ఏమి యిదివరకు మెదటఅవా?

నేరస్థుడు:—అవునండి యింతకు పూర్వము నేనొప్పుడు పట్టు పడలేదు.

ప్రియుడు:—నీవు యీవిధముగా చూచిన నేను నిన్ను నంటనే ముద్దిడు కొందును.

ప్రియురాలు:—చేయవలెనని యుండెను చేయుము. నేనునా చూపులను గూర్చుచున్నాను.

స్నేహితుడు:—ఏమి సీవిచిన్న ప్రతిమను ప్రపంచమంతా ఇదితానిని చెప్పుచున్నావు.

మరొక్కడు:—అవును కాని సత్యములో నా ప్రపంచము అంతా ఇదియే.

హైదరాబాదు

బజారు ధరలు

వేలూరి లింగయ్య అండ్ సన్సు.

వర్తకులు, కమీషన్ ఏజెంట్లు

ఉస్మానుగంజు హైదరాబాదు (దక్కన్)

ధరలన్నియు హాలీసిక్కా.

పల్లా—౧౨౦ సేర్లు తూకము.

సేరు—౨౪ తులములు.

వైశాఖ శుద్ధ ౧౩

కందిపప్పు	పల్లా	౨౬	౦ ౦
పెసరపప్పు		౧౫	౦ ౦
మినుపపప్పు		౨౩	౦ ౦
పెసర పప్పు		౬౦	౦ ౦
శనగ పప్పు		౨౧	౦ ౦
శనగపప్పు		౨౧	౦ ౦
జలాలిపూరు గోధుమలు		౨౦	౭ ౦
పిసిగోధుమలు		౧౯	౦ ౦
శరబతిగోధుమలు		౨౨	౦ ౦
బన్సిగోధుమలు		౨౫	౦ ౦
మక్కగోధుమలు		౧౭	౦ ౦
నాసికరాం బియ్యము కొ॥		౨౫	౦ ౦
నావకరాం ,, పా॥		౩౦	౦ ౦
ఉల్లిగడ్డ		౫	౦ ౦
ఎల్లిగడ్డ సేరు౧౨		౩	౧ ౦
మంచినూనె సేరు౧౨		౬	౪ ౦
రాలా		౯	౦ ౦
పిసోడిబియ్యము		౫౧	౦ ౦
ఆమకొలంబియ్యము పాతది		౨౭	౦ ౦
అవిశలు మంచివి		౧౨	౧౨ ౦
శనగలు మంచివి		౧౫	౧౨ ౦
పులుసులు		౧౬	౦ ౦
ధనియాలు సేరు౧౬		౬	౦ ౦
బెండ్లు తు ౧౧౦		౩౦	౦ ౦
బంగారము తులం ౧ కి		౨౬	౧౨ ౦
సావరిను		....	
నోట్లు		౧౪	౦ ౦
హుండీ		౧౪	౧ ౦
ఫ్యాక్టరీ బియ్యము		౨౧	౦ ౦
అకుసన్న బియ్యము		౨౪	౦ ౦
గవుసబియ్యము		౧౭	౦ ౦
తెల్లజొన్నలు		౧౨	౦ ౦
పచ్చజొన్నలు		౧౦	౪ ౦
సద్దలు		౧౦	౯ ౦
మినుములు		౧౪	౪ ౦
నెయ్యి సేరు ౪౦		౬౦	౦ ౦
సన్నపొడిచెది కొత్తది		౩౨	౦ ౦
చింతపండు కొ॥		౩౦	౦ ౦
కొబ్బరి గోటాలు ఒక్కి ౧౦౦		౫౨	౦ ౦

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర వైశాఖ శు॥ ౧౩

బుధవారము

ఆర్యసమాజ వార్షికోత్సవము

ఆర్య సమాజ వార్షికోత్సవము పోయినవారముతో ముగిసెను. ఉత్సవ ప్రారంభము నుండియు ముగియు వఱకును జనులు సభలలో క్రిక్కిరిసి యుండుటయు గూడ నుపదేశకులైన శ్రీ రామానందుగారి యొక్కయు శ్రీ సర్వదానందుగారి యొక్కయు శక్తి సామర్థ్యములను వెల్లడించు చున్నది.

హైదరాబాదులోని యార్య సమాజము సుమారు ౨౦ సంవత్సరముల నుండి యునికి గలిగి ప్రజాసేవ యత్యంత ప్రశంసనీయముగను, నితరులకు మార్గ దర్శకముగను చేయుచు వచ్చినది. ప్రతి సంవత్సరమును సుమారు ౧౦ సంవత్సరములనుండి యీ నగరమున ప్లేగు వ్యాపించి నప్పుడెల్లను నీ సమాజము వ్యాధి పీడితులకు చేసిన సహాయము చాల గొప్పది. స్వయముగా సత్యంతము గా నాప్తులైన వారలే జాడ్యస్థులను సమీపించుటకు భయపడుచుండ, జాడ్యముచే మరణించినవారి కంత్య సంస్కారములను జేయుటకు గూడ భయపడుచుండ, నీ సమాజమువారు ధైర్యముతో, ప్రేమతో, నోపికతో, శ్రమయనక, వ్యయమనక, భయము భీతియనక, దుఃఖితులకుపచారము చేసి, మృతులకు అంత్య సంస్కారములు చేసి ధన్యులైరి. ఈ సంవత్సరము మున్నెన్నడును లేని తీవ్రత హైదరాబాదు ప్లేగులో నుండెను. అయినను నీ సమాజమువారు చందాలు వసూలు చేసి, డాక్టర్ల సహాయము పొంది, జాడ్యస్థులకు పచారములు సలిపిరి. ఈ సంవత్సరము ఆర్య సమాజమువారి వలన ౧౫౦౦ జాడ్యములు పచరింప బడిరి, అందు ౬౦౧ నుండి మరణించిరి. [illegible] ఆరోగ్యమును పొందిరని వీరి నివేదిక వలన తెలియు చున్నది. శవములకు దగిన సంస్కారములను చేయుట యటుండగ, వీనిని మోసుకొని పోవుట యందును [illegible] శ్రీకామవారి పద్ధతిపై ఆర్య సమాజము వారును "ఓం" అను గురుతులతో బండ్లను నుత్తమ పద్ధతులపై సిద్ధము చేయించి వానిలో శవములను దీసికొని పోవు నేర్పాటు చేసిరి.

ఈ యార్య సమాజమువారి పద్ధతులు సర్వజనులును మెచ్చుకొన దగినవి. వీరి సేవయే ప్రత్యేకజాతి మతమునకు పక్షపాతము చూపించినది కాదు. హిందువులుగాని, మసల్మానులు క్రైస్తవులు గాని యందఱకును నొకే విధముగా సేవ చేసిరని నివేదిక వలన తెలిసికొనుట యెంతయు సంతోషావహముగా నున్నది. ఆర్య సమాజమున కిది భావ్యోన్నత్య సూచకము. క్రైస్తవులిట్టి పద్ధతుల చేతనే ప్రపంచమందు తమ మతమును వ్యాపింపజేయ గలిగిరే కాని తమ వేదాంతబోధ చేతగాదు. మన మతమందు మనకు మిక్కిలి యెక్కువ వేదాంత మున్నది. కాని మనమింకను క్రైస్తవ మత ప్రచారకులనుండి నేర్చుకొనవలసినవి వేన వేలున్నవి. ఆఫ్రికా, అమెరికా, ఆస్ట్రేలియాలోను, పసిఫిక్ ప్రక్క భాగములలోను క్రైస్తవ మిషనరీలు తమ మతము వ్యాపింప జేసినది ప్రధానముగా తమ చేసిన సేవ వలననేయని చెప్పవచ్చును.

ఆర్య సమాజము సంఖ్య ప్రకృతము సుమారు ౧౦ లక్షలున్నది. ప్రతి దినమును నీ సంఖ్య హెచ్చుచున్నది. ప్రతి దినమును శ్రీ మహర్షి దయానంద స్వాముల సందేశము మూలమూలల వ్యాపించు చున్నది. సుమారు ౫౦ సంవత్సరముల క్రిందట ఆర్య సమాజము స్థాపింప బడినపుడు దయానంద మహర్షులు అనేక విషయముల నుపదేశించి యుండిరి. నేడవన్నియు హిందూ సంఘములోని యున్ని శాఖల వారిచే నవలంబింపబడుచున్నవి.

హిందూ మతమునకు ముఖ్యాధారము ఆర్య సమాజమేయని మొన్న రామానంద స్వామి తమ యుపన్యాసమందు సెలవిచ్చిరి. ఇది నిక్కము. హిందూమత ప్రచారమునకీ సమాజము వాటునకింత యే సమాజమును చాలునట లేదు. (బ్రహ్మ సమాజములోని సంఖ్య సుమారు ౫ వేలు మాత్రమే యున్నది. మరియు నీ యల్ప సంఖ్యాకులును భిన్నభిన్న శాఖలుగా చీలియున్నారు) హిందూ మతాభివృద్ధికై యీ సమాజమువారు క్రీస్తుదేవుని రీతి ప్రాణము లర్పించు మనట్లు మరియే సంఘమువారును నర్పింప లేదు. హిందువులందు నూతనోత్తేజమును, నుత్సాహమును, నైక్యతను, ధైర్యమును, నీ సమాజముత్పాదించినట్లు మరియే సమాజమును చేయలేదు. అంత్యజోద్ధరణమును వీరు పరిశ్రమచేసినంత మరియేవ్వరును చేయలేదనిన నతిశయోక్తి కానేరదు. మొన్నటి దినము యుపన్యాసములో శ్రీ సర్వదానంద స్వాములవారు అస్పృశ్యత యనునది మూఢాచారమని యెన్నియో విధముల నిరూపించిన విషయములు వేరుచో ముద్రింపబడినవి. పాఠకులు గమనింతురు గాక!

హైదరాబాదులో మొన్నటి సమాజవార్షికోత్సవమువలన జనులలో నూతన సంచలనము కొంతకొంతకలిగినది. కాని జిల్లాలలోను గ్రామములలోను నుండుజనుల కీ సమాజవిషయము పూర్తిగా తెలియదని చెప్పవచ్చును. కర్ణాకర్ణికగా వినినవారిది ఆర్య సమాజమని తెలిసికొనుటకు మారుగా దవమూఢాచారములకు విరుద్ధమైన దగుటచే భ్రష్ట సమాజమని తప్పుగా భావించుచున్నారు. కావున నార్య సమాజమువారు జిల్లాలందు ప్రచారముచేసి వైదిక ధర్మమును జనులకు బోధించిన చాల యుత్తమముగా నుండెడిది. ఇతర మతములను దూషింపనంతవరకును స్వమతమును స్వీయమతస్థులకు బోధించుకొనుటలో నెవరి యాక్షేపణమును నుండజాలదు.

ఇంతవరకు చేసిన యుత్కృష్ట ప్రజాసేవకై మేము హైదరాబాదు రాష్ట్రీ ఆర్యసమాజ సభ్యుల నభినందించుచున్నాము. మహర్షి దయానందుని ప్రచండశక్తి; స్వామి శ్రద్ధానందుని దివ్య తేజము; మతప్రచారమునందు ప్రాణముల నర్పించిన మహాపురుషుల బలిదానమును హిందువుల భావి విజృంభణమునకు [illegible] గాత!

---

*వాల్మీకి సేవాసంఘము
—దక్షిణ హైదరాబాదు

హిందూసంఘాభిమానులగు మానవోత్తములారా! [illegible] మా సైన్యము కూడా ప్రసరింపుడు.


[illegible] వాల్మీకి సేవాసమితివారు [illegible] గ్రామములలో, శ్రీరామ చంద్రులవారి [illegible] సంగీతములో కాలక్షేపముచేసి [illegible] పురికొల్పుటకు నిశ్చయించినారు.

[illegible] ౧౯౨౮ [illegible] మే [illegible] తేది (తీర్ ౧) [illegible] నుండి [illegible] బలరాముగారి [illegible]

హిందూ [illegible] ప్రతి స్త్రీ పురుషులు [illegible] దోషములు పాటింపక [illegible] హిందూ జాతో[illegible] ముఖ్యముగా [illegible] మానంటి [illegible] ప్రార్థితులు. ఇట్లుతమ సేవకుడు,

*వాల్మీకులు
పాకీవారు

కేర్ సింగ్,
(వాల్మీకి) మంత్రి.



స్థానికవృత్తాంతములు

ఛాదరఘాటు హైస్కూలుయొక్క బహుమాన ప్రదానోత్సవము నవాబు నిజామతుజంగు బహాదురు గారి యధ్యక్షతక్రింద జరుపబడెను.

మతశాఖామంత్రులగు నవాబు సదరుయారు జంగు బహాదురు గారు మక్కానుండి తిరిగివచ్చిరి.

హైకోర్టులో రుక్సతు ఎప్టిప్రాకీ నియమముగా కొరుకనుండెను. కాని యికముందు అది పరియేను దినములవఱకేయు వచ్చునని నియమింపబడినది.

మిడిల్ పరీక్షలు

స్కూలు లీవింగు సర్టిఫికెట్టు పరీక్షలు ఆరంభమైనవి. మిడిలు స్కూలు పరీక్షలు ౧౨ మేనుండి జరుగును.

మున్సిఫుల సెలవులు.

దిగ్లూరు మున్సఫుగారగు అబ్దుల్ వాహీదుఖాన్ సాహెబు నెలదినముల సెలవుగైకొన్నందున వారిని ఫసలీ మున మూడవ తేదినుండి మౌల్వీ అహమదొద్దీన్ గారు తాత్కాలికముగా నియమింప బడునట్లు అంగీకరింప బడిరి.

ఖమ్మము మున్సఫుగారగు మౌల్వీ మానుముంఆలీసాహెబుగారి సెలవు ఇంకొక నెలవరకు హెచ్చింపబడినందున, వారి స్థానమున విధివిఅపు సనిచేయుచున్న మున్సఫుగారగు మహమ్మదుపలీఉద్దీన్ సాహెబు బి.ఏ.ఎల్.ఎల్.బి. గారే ఇంకను ౨౭ ఖుర్దాదునుండి ౨౨ తీరువఱకు పనిజేయునట్లంగీకరింపబడినది.

ఆంబదు మున్సిఫులగు రఘునాధరావుగారు సెలవు తీసికొన్నందున వారి బదులు మౌల్వీ మహమ్మదు సామత్ అలీ సా. గారును, కొడంగలు మున్సిఫులగు అమీరలీ సా. గారి బదులు మౌల్వీ సయ్యదు ఖ్యాజు అలీగారును, మున్సఫ్లుగా నియమింపబడునట్లంగీకరింప బడిరి.

అఱువది వేల రూపాయిల మంజూరీ.

విద్యాశాఖవారి కోరికపై బందర్ గూడలోని మిడిల్ స్కూలుకు భవనమును నిర్మించుటకు ౬౦౦౦౦ రూపాయల మంజూరి దొరకినది.

నిర్బంధవిద్యావిధాన ప్రయత్నములు

సయ్యదలీ అక్బరు సా. సదర్ మొహతమీం తాలీమాతు మదారిస్ బల్దా గారు ౧౧ వారముల కొఱకు మైసూరుకు పంపబడనున్నారు. వారక్కడి నిర్బంధ విద్యావిధానమును గాంచివచ్చి, మనరాష్ట్రములో హైదరాబాదునగరమందు ప్రస్తుతము నిర్బంధవిద్యావిధానము నమలులో నుంచెదరు. రాష్ట్రమంతటను నట్లు చేయుటకు విచారములు జరుగుచున్నవి.

వివేకవర్ధని థియేటరులో లెక్చరు

నేడు సాయంత్రము వివేకవర్ధని థియేటరులో శ్రీ సరస్వతీ స్వామి రామానందముగారు "శ్రీకృష్ణుని సందేశము"ను విషయముపై నుపన్యసించెదరు.

సూర్యాపేట సభలు.

౨౫, ౨౬, ౨౭, తీరు ౧౩౩౭ ఫ; ౩౦ ౩౧ మే ౧ జూన్ ౧౯౨౮ (౧) కేంద్రసంఘచతుర్థస మావేశము (౨) ద్వితీయ గ్రంథాలయ సభ (౩) వర్తకసంఘ వార్షికోత్సవము (౪) స్థానిక గ్రంథాలయ వార్షికోత్సవము (౫) భజన సమాజ వార్షికోత్సవము (౬) వైశ్యుల సభ (౭) స్త్రీలసభ.

సహకారోద్యమము; పశుచికిత్సల ఉపన్యాసములు.

యతిశేదీపముతో ఉపన్యాసములు.

సూర్యాపేటకు అన్ని వైపులనుండి మోటారు సర్వీసుకలదు.

సభలకు వచ్చువారు ౧౫ తీరు వరకు ఈ క్రింది వారికి వ్రాయవలెను.

కోదాటి వేంకటేశ్వర రావు, బి. ఏ.

ఆహ్వాన సంఘ కార్యదర్శి.

అధికారుల మార్పులు

మౌల్వీ సయ్యదు అరషద్దీన్ సా. ఎక్జిక్యూటివ్ ఇంజనియరు కెనాల్ డివిజన్ నిజాంసాగరు గారు మదరుగారి చీఫ్ ఇంజనియర్ అబ్పాషీశాఖ పైనను, రాధాకిషన్ సా. చీఫ్ ఇంజనియర్ అబ్పాషీశాఖగారు అబ్పాషీతామీరాతుజిల్లా మెదకునకు మార్చబడిరి. అరషద్దీన్ గారి స్థలమున మిస్టరు కన్నాలు అసిస్టెంటు ఇంజనియరు నిజాంసాగరు గారు మున్సరముగా పనిజేతురు.

ఉస్మానియా మెడికల్ కాలేజీ బోర్డు పరీక్షా ఫలితములు

అబ్దుల్ అసీఖాన్, ఎమ్. బి. యువరాజాసంగు; ఆర్, డి, కృపానాదమ్; కె రయిస్, రావు; టి, సి, ఖాలేకర్; హెచ్. ఇ. అడమ్స్; ఆర్, డి, జోషి, ఎస్, రామకృష్ణారెడ్డి; పిఱకింవరావు ఎ, బి, శ్రీనివాస మొదలియార్ ఎన్, వి, కృష్ణారావు; టి, భాస్కరరావు; బి, ఎ, నరసింహారావు; కి, నరసింగులు నాయుడు; మహమ్మద్ అబ్దుల్ సత్తార్; ఎమ్ సుల్తానరీఫ్; ఆర్. నంబెరుమాళ్; మిసెస్ ఎల్, ఎన్, రెడ్డి; ఎ, నటేశన్ పిళ్లే.

ప్రివైనల్:— కే. గోవిందరాజులు; బి, పద్మారావు.

ఎల్. ఎమ్. ఎ.

ఫైనల్:— మెస్సు ఏ. కౌలర్ ౨ మిస్సెస్ డి. వి. స్వామి ౩ మిస్. ఎచ్. ఎన్, డి. అ్రైన్ ౪ మిసెస్. హెచ్. డి. బాష్లే. ౫ కె బలవర్మ బొముకర్ ౬ మిస్. టి. కొం... ౯ కే. బ్రహ్మాలంకము ... ఎస్. ... ౧౦ కె ... ౧౧ ... నారాయణరావు ౧౨ టి. వి. నారాయణరావు.

ప్రిఫైనల్:— మిస్. ... ఫ్రీడమా. మిసస్ భవమ్మ్మ మిలాక్. ఏజా. లక్ష్మినరసమ్మ మహమ్మద్ గౌస్. పి. వి సుబ్రహ్మణ్యము టి. వాసుదేవరావు బి. ఎ. ఫాటక్. మహమ్మదు కాసి.

అనాగొండి సంస్థానము

ఈ సంస్థానమువారు, కొనూర్ తాలూకాలోనున్న ... ప్రకారము ఈ సంస్థానములోని లాభాల... సంస్థాన యాజమాన్యము ప్రభుత్వము బొప్పుకొన బడినది.

కాలమానము

ఈ వారమందు ... వర్షము కురిసినది. ... (రాయచూరు) బీదరు, మెదకు, ఆదిలాబాదు, ... కరీంనగరము జిల్లాలయందు ... కరీంనగరము జిల్లాలో మాత్రము ... అయినది. నాందేడు, ఆదిలాబాదు, వరంగలు జిల్లాలయందు పశురోగములున్నవి.

ఈవారమునందు వెలలిక్రింది ప్రకారమున్నవి

గోధుమలు, దొడ్డుబియ్యం, జొన్నలు జిల్లాలయందు రూపాయికి ... సేర్ల చొప్పున నున్నవి. మఱియు హైదరాబాదునందు దొడ్డుబియ్యము, పచ్చజొన్నలు రూపాయకు ... సేర్ల చొప్పున అమ్మబడుచున్నవి.

ఈ వారమందు ... జొన్నలు ఆఱుసేర్లను, ... సేర్లకు అమ్మబడెను. ... సేర్లుండెను.

"శ్రీ శ్రీ మహారాజా బహద్దరు గారి మండల పర్యటనము"

"నిజామాబాదు, నాందేడు జిల్లాల ప్రజ లర్పించిన వినతి పత్రముల కొసంగిన ప్రత్యుత్తరము"

... విద్యా ... బాబు

... పూర్వము ... ప్రజా ... మీ క్షేమ ... నన్ను ... జేసినదే గాక ... అభిమానము ... విద్య ... ప్రసిద్ధి ... రాష్ట్రమున ... జేయుటకు మాత్రమెన్నడు ... విద్యాభివృద్ధి ... సంతోషము ... విద్యా వ్యాప్తి ... మహా ... మన ప్రభువుగారే. విద్యావ్యాప్తి ...

ర్యమునకై నాశక్తి పూర్వకముగ పనిచేయుదును. నాశక్తికి మించినదిగ నున్న శ్రీ ప్రభువుగారితో మనవి చేసెదను. తుదకీ రాష్ట్రమును విద్యా విషయములో యితర రాష్ట్రములకు మార్గదర్శకముగ చేయుదును.

„వరంగల్లు జిల్లా జాగీరుదార్లు మరియు జమీనుదార్ల కొసంగిన ప్రత్యుత్తరము"

పూర్వమున మీ పెంతలో దేశసేవా పరాయణులుగను, ప్రభుభక్తి బద్ధులుగను నుంటిరి. ఎన్నియో నాగులు ప్రభువు గౌరవములను పొందితిరి. ఉదారస్వభావమున నేమి ప్రజా సంరక్షణ మందేమి మీ సాటి యెవరు లేరైరి. కనుక మీ సంఘము లితరులకు మార్గదర్శకములుగ నున్నవి. ఇప్పుడు మీలో కొంత యవిద్యాంధకారము వ్యాపించి వందున కొన్ని సుగుణములు లోపించెను. నేను ఆరు సంవత్సరముల క్రితమిక్కడికి వచ్చియుంటిని. ఎన్నియో విషయముల మీకు బోధించితిని. అందులో ముఖ్యముగ మీ బాలుర విద్యా సౌకర్యములకై ఒక పాఠశాలను మరియు (Boarding house) విద్యార్థి వసతి గృహమును నిర్మించుటను గురించి చెప్పియుంటిని కొని మీరది తిమాత్రము నాయందు ఆదరమును చూపరైతిరి. ఇప్పుడు మహోన్నతి వహించిన ప్రభువుగారు మీ సంఘాభివృద్ధికై చూపిన శ్రద్ధ యెంతటిదో చూడుడు. హైదరాబాదు నగరమున మీ పిల్లలకు విద్యా బుద్ధులు గరుపుటకై ఒక గొప్ప భవనమును మరియు పాఠశాలను కట్టించిరి. మీరు మీ జాగీరులలో చిన్నచిన్న పాఠశాలలు కలిగించి రైతులకు బాధా నష్టములను కలుగ జేయుచున్నారు. దీని కంతయు కారణము మీరు స్వయముగ జాగీరు పాలనా విషయములో శ్రద్ధ వహించకుండుటయే కనుక ఇట్టి చిక్కులు రాకయుండ సదా మంచి మార్గములనే తేర్చుకొని మీ పూర్వపు గొప్పతనము నిలుపుదురు గాక! మీ కొరకై ప్రత్యేక సహకార సంఘము బ్యాంకు నియమించుటకు నేను జరిపిన కృషి త్వరలో ఫలించునని నమ్ముచున్నాను.

"వ్యాపారులకు జవాబు"

స్నేహితులారా! నిండు ప్రేమతో నన్నాహ్వానించి సన్మానమునకు మిగుల సంతోషించుచున్నాను. మీ మండలము ఎన్నో వ్యాపారములందిది వరకే పేరు బడసి యున్నది. మీ వ్యాపారాభివృద్ధి విషయమై మీ వివరించుకొనిన యభిలాషలు ఇదివరకే ఇక్కడి కోరుఖానాల మధ్యవర్తుల వినతి పత్రముల ద్వారా విదితమయ్యెను. వాటికన్నిటికి సంతుష్టి జవాబు ఇచ్చితిని. వ్యాపారమునకు వివిధ స్థలములలో గోదాములు యావశ్యకములు. ఇట్టివి మంచిలమునకొలదిగనే యున్నందున నిజముగ మీ వ్యాపారములకు చాల ప్రతిబంధములు కలుగుచున్నవి. ఈ లోపమును తత్సంబంధ శాఖలవారు త్వరలో తీర్చెదరని నమ్ముచున్నాను. మీలో కొందరు నష్టములను తొలగించి అతి ధైర్యముగ పనులు కొనసాగించు సుగుణములు లేక పోలేదు. కాని లోకోపకారార్థమైన కార్యములను పాల్గొనుట మీయొక్క పద్ధతియై యున్నది. అనాథులకు విశాలాంగుల ఏర్పడిన యాలయములు మీ చేయూతకై యెదురు చూచుచున్నవి.

మీ తాలూకా కాగజు మంజూరు జరుగు బహద్దరు గారికి అనుకూలముగ నుండి మీ ఆగౌరవించి నందులకు నే నానందించుచున్నాను. ప్రజా పాలన మన నిజముగ ప్రజా సేవయే కాని ప్రజా పీడన కాదు.

గ్రామ సమాచారములు

మంథెన

హాల్ టికట్లు ఇయ్యనని మిడిల్ స్కూలు విద్యార్థులను భయపెట్టుట

(స్వకీయ విలేఖరి)

ఈయూరి మిడిలుస్కూలు ఉర్దూ టీచరగు మౌల్వీ రజా అలీ బేగు గారు విద్యార్థులతో „మీరు పైపికును కారణమైన పిల్లవాని పేరు తెలుపనిచో మీ హాల్ టికెట్లీయను" ని బెదరించి వాడని స్కూలు పిల్లల వలన తెలియుచున్నది. కొన్ని మాసముల క్రిందట స్కూలు మాష్టరు చర్యలకును, స్కూలులోని అక్రమ పరిస్థితులకును, అసంతుష్టి జెంది స్కూలు పిల్లలు సమ్మె గావించి యుండిరి. తరువాత మూడు దినముల వరకు గ్రామస్థుల యొక్కయు, స్కూలు మాష్టరుల యొక్కయు కమిటీలు జరిగి పిల్లల బాధల నివారించెదమని హెడ్ మాష్టరుగారు వాగ్దానము చేసియుండిరి. అప్పుడా ప్రకరణ మంతటితోనే విరమింపబడి యుండెను. కాని యిప్పుడు మరల దానిని లేవదీసి, హాల్ టిక్కెట్లీయమని ఉపాధ్యాయులు బెదరించుట శోచనీయము!

శ్రీ ఉస్మానియా తెనుగు గ్రంథాలయము

ఈ గ్రంథాలయము విషయమై జనుల దృష్టి నాకర్షించుట కెన్నిమార్లు ప్రయత్నించినను, నా యూరిలోని యుత్సాహవంతులెవ్వరు నేమరి తగవును నిద్రనుండి మేల్కొనుట లేదు. వారికింకను గ్రంథాలయముయొక్క యావశ్యకత తెలియలేదు కాబోలును!

అంజని (నాందేడు)

(ఒక విలేఖరి)

నిమ్నజాతుల పాఠశాల

ఈ యూరిలో ఆది వ ఖుర్దాదునుండి, మాల, మాదిగ, ఎడ్డెర పిల్లల కొరకు ఒక పాఠశాల తెరువబడి, దానిలో ప్రతిరోజు సాయంత్రం ౬ గంటలమొదలు ౯ గం॥ వరకు విద్య గరుపబడుచున్నది. హైదరాబాదులోని, ఆది హిందువుల (?) పాఠశాలలో వలె, కేవలము మాల బాలురనే గాక (మాదిగ, ఎడ్డెర మొదలగువారు, మాలవారిలోన స్పృశ్యులట్లు అనగా అస్పృశ్యులని యర్థము) అన్ని జాతులవారిని చేర్చి నిష్పక్షపాతముగా విద్య గరుపు చుండుట ప్రశంసనీయము. దీనికి కారణము, బహుశః, స్థాపకులు, అస్పృశ్యులలోన, ఒక జాతి వారు గాక పోవుటయే యని యూహింప నగును. ఈ విషయమున సత్యంత, శ్రద్ధతో పనిచేయుచున్న మ॥ రా॥ ఏ. వీరేశం గారు ఎంతయు ప్రశంస నీయులు. వీరి తీవ్ర కృషివలన, పాఠశాల త్వరలో వర్ధిల్లునని నమ్ముచున్నాము! బాలుర సంఖ్య ౩౦ వరకు గలదు. ప్రారంభ దశలోనున్న ఈ పాఠశాలలోని బాలుర సంఖ్య తృప్తికరమైనదనే చెప్పవచ్చును.

భాషా ప్రచారము

శ్రీ వీరేశంగారు, ఆంధ్ర భాషాభిమానులు. వీరు గోలకొండ, సుజాత, రయ్యత్ మొదలగు పత్రికలు తెప్పించుచున్నారు. వీరి వద్దగల అమూల్య గ్రంథములను, పత్రికలను, అక్కడి వారికిచ్చి చదివించుచు, మహారాష్ట్ర ప్రాంతములలో నీ విధముగా ఆంధ్రభాషా ప్రచారము చేయుట ఎంతయు కొనియాడదగినది.

న్యాయమూర్తి పతులకు జవాబు

మీరు నాపై జూపిన ప్రేమయే నన్నానందింప జేయుచున్నది. నేనింత యర్హత సంపాదించినని యుల్లసించి యుండ యోగ్యుడనని ప్రార్థించుచున్నాను. పురపాలక సంఘములు మరియు లోకల్ ఫండు సంఘములు ప్రజల స్వాధీనము చేయు విషయము శ్రీ సర్కారువారి విచారణ యందున్నది. త్వరలో మీ కోర్కెలు సఫలము కాగలవు. ఇనుపదారుల కొరత, విద్యా ప్రచారము మరియు యంత్రాలయముల విషయమై శ్రీ సర్కారువారు తమ సానుభూతిని జూపగలరు. ముద్రాక్షర శాలలనిబంధనలలో యెట్టి అనుకూలములు కలిగింపవలెనో విశదముగ తెల్పిన న్యాయమైన మార్పులను చేయించ గలను.

కి. భారతీయులారా! మీరు ప్రోత్సవములని తెలియుచున్నారు. మీరు మంచివి సంగతులు మంచివి. మీర వలంబించిన సంగతులు మిమ్ము తప్పుత్రోవలలో బడగొట్టును.

మీరు పిచ్చి విచారములలో మునిగి యున్నారు. దురాచారపు పిచ్చిలో నున్నారు. అందువలన మీరు దయానందుని యుపదేశమును వినుడు [illegible] గ్రోలుడు. వేదముల జదువుడు. చదివి సన్మార్గము నవలంబింపుడు."

తరువాత మూలశంకరుని కుమారిక యగునొక [illegible] బాలిక యీశ్వర ప్రార్థన చేసి యిట్లు హితబోధ గావించెను. "మీరొకే ధర్మమును పాలింపుడు. అని సర్వశక్తిమంతుడగు పరమేశ్వరు నొక్కనినే భావింపుడు. మీలో శారీరక, ఆత్మీయ, బలములను పెంపు చేసికొనుడు. బ్రహ్మచర్యమును కాపాడుకొనుడు. దానిని చెడగొట్టుకొని మీరు దుర్బలులగుటయేగాక మీ భావి సంతానమును గూడ దుర్బలుల జేయకుడు. వారిని బలవంతులుగ నొనర్పుడు. మిమ్ము మీరు సవరించుకొనుడు." బాలికకు బహుమాన మొసగబడిన తరువాత మరలభజన జరిగెను.

జనులు సుమారు రెండువేలమంది వచ్చియుండిరి. కరతాళధ్వనులలో సభ ముగిసెను.

నాల్గవ దినచర్య

పండిత కేశవరావుగారి యుపన్యాస సంగ్రహము.

సనాతన ధర్మమునగా తలిదండ్రుల యాజ్ఞను పాలించుట బిడ్డలవిధి, పాపములు పెద్దవి కావు. గోహత్య, మాతృహత్య. కనుక ఋషి తన తండ్రియాజ్ఞవల్లన గోహత్య నొనర్చెను. కానియది తండ్రియాజ్ఞచే చేయుట వలన పాపమని యెంచబడ లేదు. పరశు రాముని తండ్రి యతని తల్లిని జంపుమని యాజ్ఞాపించ యతడట్లు చేసెను. కాని యది పాపముగ నెంచబడ లేదు. ఎంత చెన్నినా [illegible] యుదాహరణము లీయగలను. తండ్రి యాజ్ఞను నెరవేర్చునప్పుడు ఏదైన పాపమొనర్చిన యది పాపమనబడదు. రామచంద్రుడు లక్ష్మణునితో చెప్పెను. "నేను వనవాసమునకు వచ్చుటకు కారణమేమి నాయనగారు చెప్పినంతనే నేను ౧౪ సం॥ల అరణ్యవాస మొనర్చుచున్నాను? నన్నంత యెక్కువగ ప్రేమించు కైకయు నన్ను డవికి బంపుటకు కోరుట సమంజసముగ నున్నదా? కాదు. అది [illegible] న్యాయము. అందువలన నేను రాజ్యమేలుట చూచి గూడ నది నిష్ఫలమయ్యెడిది. అందువలన వర్తమానమునకు విరుద్ధము ప్రయత్నించుట ధర్మవిరుద్ధము. అదృష్టము నెట్లు సూత్రించవలయునో నేను చెప్పెదను. మన మెన్నడును తలచని పని మనకు జరిగినచో లేక, తలచి ప్రయత్నించిన పని నెరవేరకున్నచో నది యదృష్టమనబడును. తల్లి యతని అరణ్యమునకు బోనీయకుండెను. కాని రామచంద్రుడు పితృభక్తి కలవాడు. అందువలన నతడు ౧౪ సం॥ల అరణ్యవాస మొనర్చెదనని చెప్పెను, రాజ్యమును విడుచునప్పుడతడు చెప్పిన తుదివాక్యము లివి. "రాజ్యము నొసగుట మనచేతిలో లేదు. కాని దానిని గూడ నిష్ఫల మొనర్చియుండినచో నేను నా రాజ్యమును తండ్రిగారి మాటపై విడిచి పెట్టితిని. ఇంకొకటి నాయనగారు ఈ రాజ్యమును పాలించువారు. అందువలన వారిని యాజ్ఞను నెరవేర్చుట మనకు ధర్మమై యున్నది. తల్లి పుత్రుని కాజ్ఞ యిచ్చునప్పుడు చెల్లుగుట్టలను, అతని రక్షించుటకై ప్రార్థించి, రామచంద్రునితో "తండ్రి యాజ్ఞను పూర్తిగా పాలింపుము. ౧౪ సం॥ల అరణ్యవాస మొనర్పుము." అని చెప్పెను. రామచంద్రుడు మనకు జెప్పిన దేమనగా "తండ్రియాజ్ఞను నెరవేర్చుడు. దానివల్ల నష్టము వచ్చునని యెంచకుడు తప్పక తండ్రియాజ్ఞను నెరవేర్చుడు."

తరువాత స్వామి సర్వదానందుగారిట్లు యుపన్యసించిరి:—

ఆర్య సమాజముయొక్క నిజమైన యభిప్రాయము, ప్రపంచమందంతట వైదిక ధర్మము ప్రచలితము గావలయును. అనియే దయానందుని యభిప్రాయము, ఏదేశమునందు వైదిక మర్యాద ప్రచారమును గాంచునో యచ్చట, తల్లులు, బిడ్డలు సుఖముగ జీవనము చేయగలుగుదురు. సుఖము ప్రాప్తిగా గోరుదురు, కాని వైదిక మర్యాదవలన సుఖ మెక్కువగను, దుఃఖము తక్కువగ నుండును. మీరావేదములను నమ్మినను, ఇతరుల కిట్లు చేయుటకు బోధించవలెను. అతని యుదేశము ప్రపంచ సేవ. ప్రపంచములో జంతువులన్నియు వచ్చినవి. శారీరకోన్నతి, ఆత్మోన్నతి, సామాజికోన్నతి కావలయును. నా శరీరములో బలమున్నదను కొనుము కాని నాలో యాత్మోన్నతి లేకున్న నన్నొక రైతు లాఠీ చేసి వేయును. పిల్లలను తలిదండ్రులు కాపాడుచున్న యెడల అతని పిన్ననాడే దెబ్బలు [illegible] తొప్పులు కలుగవచ్చును. బాల్యమునందు దుర్బలత్వము, ముసలితనములో దుర్బలత్వము. అందువలన దుర్బలులు ప్రపంచమున నేమియు చేయజాలరు: ఆత్మిక సంస్కారము లేకుండ శారీరక బలమున్న యెడల ఇతరులకు హాని కలుగును. రెండును సమానముగా నుండవలయును. శారీరకోన్నతితో బాటు ఆత్మోన్నతి గూడ కావలయును, మీ విచారములొక్కటిగా యుండి యితరులకు హితకారులుగ నుండవలయును. అని వేదములు చెప్పును. ఇప్పుడే [illegible] దూడపై ప్రేమయున్నట్లు ఇతరులందతి [illegible] నుండవలయునని వేదములు బోధించుచున్నవి. [illegible] పండకు పోయినప్పుడు దానిని కర్రతో కొట్టును. కాని యతని దెబ్బలు రుచింపక [illegible] ను పెంచును. వేదములు గూడ డాక్టరులవలె రోగముల శత్రువులును, రోగుల మిత్రులునై యున్నవి. జనులు కొందరు మనయాజ్ఞలను మీరకుండరు [illegible] వారిని భంగిలని, [illegible] అస్పృశ్యులుగ [illegible] చుచున్నాము. [illegible] విశ్వసింపగము. వారిని మన సహోదరులుగ దలచుము. వారు చేసిన తప్పులు క్షమార్హములు. ఎందుకన [illegible] తెలియదు. ఒక చిన్న పిల్లవాడు అన్నమును పాడుచేసినగా తల్లి సంతోషించును. కాని వాడే పెద్దవాడైనంత నట్లు చేసినచో కోపగించుకొనును. అస్పృశ్యులగు వారు తెలియక తప్పొనర్చునందున క్షమార్హులు. కాని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు వారిని [illegible] దూరముం. వేదములు మానవులను స్నేహితుల వలె చూడుమని బోధించుచున్నవి. మారు దేనిచక్కని బోధించెను! కాని యిచట అట్లులేదు.

స్వామివారి చరిత్రను జూచి అన్ని సంస్థల వారును సంపాదించును [illegible] కోరెదము! ఏ వస్తువు [illegible] దలచుచున్నదో [illegible] కాని మనము [illegible] అని [illegible] జూచినవా

మాలు, పులులు, అస్పృశ్యులు, మీరు కారు. మీరును అనుకొనువారు సమాజమునకు హీనకారులా, కారా, చూడుడు. ఒక బాలిక వానిని మీరస్పృశ్యుడని ఎంచుకొనుచున్నారని అడిగిన మీరువానితో వారు నుతికట్టబడుచున్నా రనుకొనుచని చెప్పుచున్నారు. అట్టులు మాతికి రొట్టయినదో మీవల్లనే! అట్టి మాతికి ఒట్టుల మతికి స్వచ్ఛమైనదగునా చెప్పుడు, స్వచ్ఛపు వస్త్రము మాతికిచేయువాడేనా స్పృశ్యుడా? ఆక్షేపణగీవాడుకాడు.

వేదములను జనువుడు. మీరు మాటలను మాత్రము చెప్పుదురు. కాని పనిని చేయు అలవాటులేని వారు. అం తే ౨౨ కోట్లు సనాతన హిందువులని చెప్పుచున్నారు. వారిలోని ౬ కోట్లు అస్పృశ్యులను దీసివైచిన ౧౬ కోట్లు మిగులు దురు. వానిలో ౨౪ కోట్లు విధవలు. 3 కోట్లు వివాహము కానివారు ఇట్లు ౫ కోట్లు సంతతానయము కలిగింపజాలని వారిని తీసివేసినచో ౧౦ కోట్లు మిగులుదురు. వీనిలో నూటికి ౭౦ మందికి సంతానములేదు, ౩౦ మంది మాత్రమే సంతానమును గలవారు. రాము లీలను మీరు చూచియుందురు. రాము రావణయుద్ధము గాంచుడు. విభీషణుడు తన యన్నయగు రావణుని విడచి రామునితో, లంక సైన్యాలి వెడలినవానితో బోయి కలిసెను, కారణమేమన రాముడు అతనిని ప్రేమించెను. ప్రేమించు వాని వద్దకే జనులు పోవుదురు. వేదముల సందేశమునూడ ప్రేమయే, పర్యమును పాలించుమనియే వేదములును, మహర్షి దయానందుడును, బోధించుచున్నారు. భారతవర్షము వంద సత్యము వేదములకన్న మిక్కిలి ప్రబలమైనది. దీనికి కారణము ఏమనగ. వేదములనే యనుసరించి పాలించిన చో అపత్యము ప్రపంచములో నుండదు.

ఏ జీవితమువల్ల యుత్తరుకాలమందు మనము పవిత్రులమగుదుమని మహాత్ముడిచేయను దేనినిమూహ్మాస్యచో నేర్చెనని చెప్పుచున్నారో యది మా వేదములలో యిది నిలిచియున్నది. ఒకటి, తొమ్మిది, పూర్ణసంఖ్యలు, తొమ్మిదొకట్లు తొమ్మిది. తొమ్మిదిరెండ్లు పదునెనిమిది. ౯ × ౨=౧౮ ౧ × ౯=౯. మూడును తొమ్మిదిలో నే మార్పును లేదను గలగలేదు. అట్లే ౯ × ౬=౫౪; ౫+౪=౯. ఇప్పుడు కూడ మారలేదు, తొమ్మిది సంఖ్య మార్పులేనిది. అందువలన తొమ్మిది సంపూర్ణ సంఖ్యయై యున్నది, అట్లే పరమాత్మ ఒక్కడై యున్నాడు, ఆ తొమ్మిదే తరువాత ౧౦ అగును. సరిలో తొమ్మిదిగలవు. ఒకటి కలదు, కాని వ్రాయునప్పుడు ఒకటి వ్రాసి దానిక్రింద సున్న పెట్టుదురు. సున్నకు విలువలేదు, కనుక ఒకటి మాత్రమే మిగిలినది, అట్లే సృష్టిలో ప్రళయము జరిగిన పిదప, పంచాయము గలిగిన తరువాత ఒక్కడే దేవుడు మాత్రమే మిగులును. వేదములు దీనినే చెప్పుచున్నవి. మహాత్మ ప్రాంచయులను మీరుమార్పులవేల ప్రాణాలను వదలినవారిలోనూడ దేవుడున్నాడుగదా! అని బహుల చెప్పగను అప్పుడునదయావదిము వారితో మీరట్లుమార్చని ప్రాణంపున్నదని జీవముల మీలో లేదని నిరంతము యునది. అందువల్ల మీరు మీలోనే చూచుకొనుడు. అని చెప్పెను. శరీరమును బ్రద్దలుచేసి లోపలి దీపమును మల్లు, జ్యోతియైన సిరపైన విశ్వమైనట్టి దనుజునంతి ఎఱుకు తిరుగుచుండును మీ మనస్సు వద్దనున్నవారు లోనున్న సృష్టికర్తయని నైపుణ్య మగలడు. నిద్రలేచి, నూర్యుడుదయించుటకు గంటకాలము ముందు మనస్సు నుంచవలెను. అట్టిసమయము బ్రహ్మ చింతనచేయవలెను. దానికిందునను బ్రహ్మముహూర్త మని చెప్పబడినది. చిన్న చిన్నపిల్లలు మాయామైతే

లు పెద్దమక్కలు మాత్రతేయుయున్న సమయము బ్రహ్మముహూర్తము. ఆసమయమున భగవద్ధ్యానమునే యువాడే కోరికను పొందగలడు. అరుణోదయమున నుండువాడే ఆనందించు కొనగలడు. ఇప్పటి కాలపు విద్య కొంతయు వద్దతియే వేటగా నున్నది. ప్రొద్దుననే లేవవలయును, అట్టి సమయమైన సమయమున, సమానమగు బ్రహ్మానంద చింతించిన లాభముండును, పరమేశ్వర చింతనలేకున్న మీజీవితమంతయు వ్యర్థమగు విరర్థకము. ఒకటి యను సంఖ్య లేకున్న సంఖ్య అన్నియు [illegible] అగునట్లు ఒక్కడేవుని చింతన లేకున్న నంతయు వ్యర్థము.

ఏ ఆర్యులు పరమేశ్వరుని మరచిరో వారే నాశ యుండిక పరి మందరను వంగకుండిరో వారే పేదరు లు, మూర్ఖులు, గోరీలమోయుట వంగుచున్నారు. ఆర్యసమాజము మీకు హితైషి, అందువలన దాని మాటల ను వినుడు. దాని వల్ల మీ జీవితము సుఖదాయక మగును. మీ జీవితమువల్ల యితరులకా నందము కలుగును. వైదిక మర్యాదను విడచి శ్రేష్ఠ అచారములవలన నభివృద్ధికి వచ్చునని రాజులు శ్రేష్ఠులు వినుపుడు. దానిలోనే కల్యాణము గలదు."

రాయ్ విశ్వేశ్వరనాథ గారు కృతజ్ఞతనర్పించిన తరువాత భజన కాలాక్షేపములతో సభ ముగిసెను.

—

చందాదారులందఱికి సూచన

కొందఱివరకు మమ్ము ప్రోత్సహించి చందాదారులై యున్నారు. మా పత్రిక మూడవ సంవత్సరము తీరు నెల ౧ తేది నుండి ప్రారంభమగును. చందా కాలము ముగిసిన వారికి వీ. పీ. లు వెంటనే పంపుచున్నాము. అను గ్రహించి తీసికొని మాకు సాయపడుదురని ప్రార్థన. అట్లు మాకు పత్రిక యిష్టములేని యెడల వీ. పి. తిరుగ గొట్టి మాకునష్టము కలిగించుటకు బదులుగా యిప్పుడే శ్రమచేసి యొక కార్డు వ్రాసి పంపిన నదియే అనుగ్రహముగా భావించి కొందుము.

సంపాదకుడు

నా. గౌరీశంకరవర్మ అందుకో.

మావద్ద రెడ్డికుల నిర్ణయ చంద్రికయు, వారివారి పంస్కృత తెలుగు, గ్రంధములును ఇంగ్లీషు, ఉర్దూ నూ్తలు పుస్తకములును, అమ్మబడును.

ఈ క్రింది వారికి ఏజంట్లుగా నున్నాము,

ఆంధ్ర జన పత్రిక, మద్రాసు సంవ॥ చందా. ౧౪–౮–౦

,, అర్ధ సం॥ చందా. 14–4–0, నెల చందా. 2–9–0. ఆంధ్ర వారపత్రిక సంవత్సరము చందా. 4–12–0. భారతి సచిత్రమాస పత్రిక, సం॥ చందా. 7–2–0. కృష్ణాపత్రిక, సం॥ చందా. 4–12–0. శ్రీ వైష్ణవ పత్రిక, సం॥ చందా. 2–8–0. ఆరోగ్య ప్రకాశిక, సం॥ చందా, రు 2–0–0, దివిసీ పత్రిక చందా. 4–8–0. వీ. పీ. ఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్ర బుక్కు డిపో,

౫౬–౩–, రెసిడెన్సి పెద్దగడియారం చౌరస్తా దగ్గర,

(హైదరాబాదు దక్కను)

కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దరు తెలుగు కంపాజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు

గోలకొండ పత్రికాలయము

ట్రూపుబజారు

హైదరాబాదు.

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౪

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn